

అర్జీల పరిష్కారంలో అలసత్వం వహిస్తే చర్యలు

నూజివీడు: 'స్పందన'లో స్వీకరించిన అర్జీల పరిష్కారంలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని సబ్ కలెక్టర్ ఆదర్ష్ రాజేంద్రన్ హెచ్చరించారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులు గడువులోగా పరిష్కరించాలన్నారు. పరిష్కరించేందుకు వీలుకాకపోతే దానికి గల కారణాన్ని సంబంధిత అర్జీదారుడికి తెలియజేయాలన్నారు. స్పందనలో 11 అర్జీలు వచ్చాయని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు పంపామన్నారు. డీఎల్పీఓ సుందరి, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ భాస్కరరెడ్డి, ఏసీడీపీఓ నాగేశ్వరి, ఏడీఏ విద్యాసాగర్, హెచ్ఓ హేమ, వైఎస్సార్ క్రాంతి పథం ఏరియా కో-ఆర్డినేటర్ విజయకుమారి పాల్గొన్నారు.

స్పందనలో ఏడు దరఖాస్తులు

గంపలగూడెం: గంపలగూడెం తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి ఏడు అర్జీలు వచ్చినట్లు తహసీల్దార్ బాలకృష్ణారెడ్డి తెలిపారు. వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

ఐదు దశల్లో ఆడుదాం ఆంధ్రా క్రీడల పోటీలు

విస్సన్నపేట: గ్రామ, వార్డు సచివాలయ స్థాయి నుంచి ఐదు దశల్లో ఆడుదాం ఆంధ్రా క్రీడల పోటీలకు సంబంధించి సోమవారం నుంచి డిసెంబర్ 13వ తేదీలోగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఎంపీడీఓ వెంకటరమణ తెలిపారు. క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్ డబుల్స్ పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. విజేతలకు నగదు బహుమతి ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు వెబ్‌సైట్‌లో కాని, 1902 కాల్ చేయడం ద్వారా సమీపంలోని సచివాలయంలో నమోదు చేయించుకోవాలని ఎంపీడీఓ పేర్కొన్నారు.




























పేదల పక్షపాతి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి

ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు

నూజివీడు: 20 ఏళ్లకు పైగా పేదలు సాగు చేసుకుంటున్న భూములకు సంపూర్ణ హక్కు కల్పించి వారిని లక్షాధికారులను చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనని ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. మండలంలోని 1,121 మంది పేదలకు సంబంధించిన 1,060 ఎకరాలకు సంపూర్ణ హక్కు కల్పిస్తూ పట్టాలను, 319 మంది పేదలు సాగు చేసుకుంటున్న 226 ఎకరాలకు నూతన అసైన్‌మెంట్ పట్టాలను లబ్ధిదారులకు మండల పరిషత్ కార్యాలయం వద్ద నిర్వహించిన సభలో ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2006లో మహానేత, అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పేదలు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వగా, ఇప్పుడు మళ్లీ వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పేదల భూములకు పట్టాలు ఇచ్చారన్నారు. అసైన్‌మెంట్ భూములకు సంపూర్ణ హక్కు కల్పించడం వల్ల లబ్ధిదారులు తమ ఆర్థిక అవసరాలకు ఎవరికైనా విక్రయించుకోవచ్చన్నారు. అంతేగాక ఈ భూములకు పట్టా భూములకు మాదిరిగా అధిక రేటు కూడా వస్తుందన్నారు. ఒక్క నూజివీడు మండలంలోనే 1,440 మంది పేదలకు అసైన్డ్ పట్టాలను అందించగా వారిలో 1,121 మందికి సంపూర్ణ హక్కును ప్రభుత్వం కల్పించిందన్నారు. రాబోయే ఎన్నికల్లో పేదలంతా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా ఉండి మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, జెడ్పీ వైస్ చైర్మన్ గుడిమళ్ల కృష్ణంరాజు, తహసీల్దార్ డీవీఎస్ యల్లారావు, ఎంపీడీఓ పీఏ విజయ్‌కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకటేశ్వరరావు, ఏపీ విద్యా మౌలిక సదుపాయాల సంస్థ డైరెక్టర్ వెంకటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ నూజివీడు మండల, పట్టణ అధ్యక్షుడు శివ, రాము, మున్సిపల్ కో–ఆప్షన్ సభ్యుడు మురళీకృష్ణ, నాయకులు నగేష్, రవీంద్రరెడ్డి, రాంబాబు, నాని పాల్గొన్నారు.



పేదలకు పట్టాలను అందజేస్తున్న ఎమ్మెల్యే వెంకట ప్రతాప్ అప్పారావు, సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్

భూసంస్కరణలు విప్లవాత్మకం

ఆగిరిపల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న భూసంస్కరణలు విప్లవాత్మకమని ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. మండలంలోని పేదలకు అసైన్‌మెంట్ పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. లబ్ధిదారులకు ఎమ్మెల్యే ప్రతాప్ పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1,021 ఎకరాలకు సంబంధించి పట్టాలను పేదలకు అందిస్తున్నామన్నారు. చంద్రబాబు హయాంలో ఒక ఎకరం భూమికి కూడా పట్టాలు ఇవ్వలేదని, నూజివీడు ప్రాంతంలో రాజధానిని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించి మోసం చేశారని ధ్వజమెత్తారు. జెడ్పీటీసీ సభ్యుడు వీరబాబు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు నరసింహారావు, జిల్లా కార్యదర్శి హరిబాబు, జిల్లా ఉపాధ్యక్షురాలు సుజనకుమారి, తహసీల్దార్ ఉదయభాస్కర్, ఎంపీడీఓ శంకర్‌రావు, ఎంపీటీసీ సభ్యులు సాదం గోపి, నాగుల్ మీరా, నాయకులు ఇస్సాక్, సర్పంచ్‌లు అత్తి మురళీ, దిలీప్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో కార్తిక సోమవారం పూజలు



నెమలి వేణుగోపాలస్వామి ఆలయంలో దీపోత్సవం



మైలవరం శివాలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

మైలవరం: కార్తిక సోమవారం సందర్భంగా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మైలవరం పాత శివాలయం ప్రాంగణంలో మహిళలు పెద్ద సంఖ్యలో చేరి దీపాలు వెలిగించి పూజలు నిర్వహించారు.

చాట్రాయిలో..

చాట్రాయి: కార్తిక పౌర్ణమి పురస్కరించుకుని సోమవారం మండలంలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉదయం నుంచి అన్ని గ్రామాల్లో కార్తీక పౌర్ణమి వేడుకలు నిర్వహించారు. సి గుడిపాడు శివాలయం, చాట్రాయి ఉమా రామలింగేశ్వర ఆలయాలు భక్తులతో కిక్కిరిసి పోయాయి.

ఇబ్రహీంపట్నంలో..

ఇబ్రహీంపట్నం: కార్తిక సోమవారం పురస్కరించుకుని ఇబ్రహీంపట్నం పవిత్రసంగమం వద్ద భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు ఫెర్రీతో పాటు గుంటుపల్లి, దాములూరు, తుమ్మలపాలెం గ్రామాల్లోని ఘాట్ల వద్ద తెల్లవారుజాము నుంచి స్నానఘాట్లుకు చేరుకున్నారు. స్నానాలు ఆచరించి నదీమ తల్లికి దీపాలు వెలిగించి పూజలు చేశారు.

గిరి ప్రదక్షిణ

మెట్టగుట్ట(గంపలగూడెం): మండలంలోని పెనుగొలను శివారు మెట్టగుట్టపై విరాజిల్లుతున్న శేషాచల శ్రీనివాసస్వామి ఆలయం వద్ద పౌర్ణమిని పురస్కరించుకుని సోమవారం గిరి ప్రదక్షిణ జరిపారు. ఆలయ అర్చకులు యోగానందాచార్యులు, శ్యామ సుందరాచార్యుల ఆధ్వర్యంలో ముందుగా శేషాచల శ్రీనివాసునికి విశేష పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు జొన్నల ప్రతాపరెడ్డి పాల్గొన్నారు.

దీపోత్సవం

గంపలగూడెం: కార్తికమాసం సందర్భంగా మండలంలోని పలు ఆలయాల వద్ద సోమవారం రాత్రి దీపోత్సవం నిర్వహించారు. నెమలి వేణుగోపాలస్వామి ఆలయంలో శంకు, చక్రం, నామం, ఓం, శివలింగాకారంలో ప్రమిదలు ఉంచి దీపత్సోవం జరిపారు. ఆలయ ప్రధాన అర్చకులు తిరునగరి గోపాలచార్యులు ప్రత్యేక పూజలు జరిపారు. తోటమూల సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయం ఆలయ ప్రాంగణంలో గాయత్రి విద్యాలయంలో విద్యార్థులచే 1,116 ప్రమిదలతో శివలింగాకారం ఏర్పాటు చేసి ఒత్తులు వేసి వెలిగించారు.

తిరువూరులో..

తిరువూరు: తిరువూరు పాత బస్టాండు సెంటర్‌లోని శివాలయంలో కార్తీక సోమవారం పరమేశ్వరుడ్ని విశేష అలంకారణంతో పూజాధికాలు నిర్వహించారు. రామలింగేశ్వరస్వామి ఆలయంలో మహిళలు కార్తీకమాస పూజలు నిర్వహించారు. వెంకటాచక స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని గరుడోత్సవం జరిగింది.

కాలినడకన ఆంజనేయస్వామి సన్నిధికి

మేడూరు(గంపలగూడెం): పౌర్ణిమ సందర్భంగా మండలంలోని మేడూరు శ్రీవీరాంజనేయస్వామి సన్నిధికి భక్తులు సోమవారం కాలినడకన గంపలగూడెం నుంచి వెళ్లి స్వామిని దర్శించుకొన్నారు.

సాయిబాబా ధ్యాన నిలయంలో..

గంపలగూడెం: గంపలగూడెం షిరిడీ సాయిబాబా ధ్యాన నిలయంలో నందా దీపోత్సవం సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ముందుగా అర్చకులు కృష్ణమాచారి సాయిబాబాకు విశేష పూజలు చేశారు. బాబా ప్రతిమను పల్లకిలో ఉంచి భక్తులు మోసుకుంటూ నందా దీపాలతో మందిరం చుట్టూ 11 ప్రదక్షిణలు చేశారు.

ముసునూరులో..

ముసునూరు: కారిక మాసం రెండో సోమవారం, పౌర్ణమి ఒకేరోజు రావడంతో మండలంలోని శివాలయాలు భక్తుల శివనామస్మరణతో మార్మోగాయి. సోమవారం తెల్లవారు జామున అమృతఘడియల్లో బలివేలోని చారిత్రక ప్రసిద్ధ బలేరామస్వామి ఆలయంలో త్రిలోచనునికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జ్యోతిర్లింగాక్షక పారాయణంతో, అభిషేకం, విశేష పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ నాగేశ్వరరావు, ఈఓ కొండలరావు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

హెచ్‌ఐవీపై అవగాహన ఉండాలి

నూజివీడు: హెచ్‌ఐవీని సమాజం నుంచి పారదోలేందుకు దానిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని రైడ్స్ ప్రాజెక్టు మేనేజర్ ఎం.లక్ష్మి అన్నారు. పట్టణంలోని సెయింట్ ఆన్స్ కాలేజీలో సోమవారం హెచ్‌ఐవీపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హెచ్‌ఐవీ అనేది అంటించుకునే వ్యాధే గాని అంటు వ్యాధి కాదన్నారు. అరక్షిత శృంగారం వల్ల, హెచ్‌ఐవీ సోకిన వ్యక్తి రక్తాన్ని ఎక్కించుకోవడం ద్వారా, సిరంజీల ద్వారా, బార్బర్ షాపులో హెచ్‌ఐవీ బాధితుడికి వాడిన బ్లేడ్‌ను ఇంకొకరికి వాడటం ద్వారా హెచ్‌ఐవీ వ్యాప్తి చెందుతుందన్నారు. హెచ్‌ఐవీ బాధితుల పట్ల వివక్షత చూపవద్దన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సిస్టర్ అమూల్య, ఏఎన్ఎం పద్మజ, అవుట్ రీచ్ వర్కర్స్ కమల, ప్రేమలత, యోగేశ్వరి పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న రైడ్స్ ప్రాజెక్టు మేనేజర్ లక్ష్మి

సిమెంట్ రోడ్డు పనులు ప్రారంభం

రెడ్డిగూడెం: మండలంలోని కూనపరాజుపర్వ గ్రామంలో బత్తుల నాగేశ్వరరావు ఇంటి దగ్గర నుంచి బండారు నాగరాజు ఇంటి వద్ద నుంచి జీజీఎంపీ గ్రాంట్ నుంచి రూ. 5 లక్షలతో నిర్మించే సిమెంట్ రోడ్డు పనులను జెడ్పీటీసీ సభ్యుడు పాలంకి విజయభాస్కరరెడ్డి సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు బొలగాని తిరుపతిరావు, తోటకూర రవిబాబు, ప్రసాద్, శ్రీను, శ్రీనివాస్, రాయుడు శ్రీను, సత్యనారాయణ, వెంకటనరసయ్య, వసంతరావు పాల్గొన్నారు.



సిమెంట్ రోడ్డు పనులను ప్రారంభించిన జెడ్పీటీసీ సభ్యుడు విజయభాస్కరరెడ్డి

జీవన గమనంలో అంతర్జాలం ఒక భాగం

మైలవరం: మన జీవన గమనంలో అంతర్జాలం ఒక భాగంగా మారిపోయిందని ప్రిన్సిపాల్ డాక్టర్ కే అప్పారావు తెలిపారు. మైలవరం లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో సీఎస్ఈ, సీఎస్ఈ(ఏఐ అండ్ ఎంఎల్) విభాగాల ఆధ్వర్యంలో అమెజాన్ వెబ్ సర్వీసెస్–క్లౌడ్ ఇన్ రియల్ వరల్డ్ సీనారియో పై మూడో సంవత్సరం విద్యార్థులకు శిక్షణ కార్యక్రమం సోమవారం ప్రారంభించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నేటి ఆధునిక ప్రపంచంలో సమాచారాన్ని ఎక్కడ కావాలంటే అక్కడ ఉపయోగించడానికి క్లౌడ్ కంప్యూటింగ్ పలు విధాలుగా సహాయ పడుతుందన్నారు. సీఎస్ఈ విభాగాధిపతి డాక్టర్ వీరయ్య మాట్లాడుతూ అంతర్జాలంలో రోజు ఉపయోగించే చాలా క్లౌడ్ అప్లికేషన్స్ ఎలా పనిచేస్తున్నాయో తెలియదన్నారు. అలాగే అమెజాన్ వెబ్ సర్వీసెస్ యొక్క విశిష్టతను వివరించారు. సీఎస్ఈ ఏఐ అండ్ ఎంఎల్ విభాగాధిపతి డాక్టర్ జయప్రద పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై కళాజాత బృందం ప్రదర్శన

నూజివీడు: మండలంలోని దిగవల్లిలో జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఆధ్వర్యంలో సోమవారం ఆర్థిక అక్షరాస్యతపై ప్రచార జాత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామీణ, పట్టణ ప్రజలకు బ్యాంకు అందిస్తున్న పలు పథకాలను వివరించారు. ప్రతి ఒక్కరూ సహకార కేంద్ర బ్యాంకులో పొదుపు ఖాతాను తెరవడం వల్ల అనేక ప్రయోజనాలు పొందవచ్చన్నారు. ఏటీఎం కార్డు, డెబిట్ కార్డు, రూపే కార్డు వంటి వాటిని కూడా అందిస్తారన్నారు. బ్రాంచ్ మేనేజర్ క్రాంతి సుధ, సొసైటీ అధ్యక్షుడు దేవేంద్రరెడ్డి, సెక్రటరీ పొడపాటి రాజశేఖర్ పాల్గొన్నారు.

నేడు పల్లెకు పోదాం కార్యక్రమం

విస్సన్నపేట: మండలంలోని పుట్రేల గ్రామ సచివాలయం–1 పరిధిలో మంగళవారం పల్లెకు పోదాం కార్యక్రమం మధ్యాహ్నం మూడు గంటలకు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ వెంకటరమణ సోమవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణ నిధి పాల్గొంటారని ఎమ్మెల్యే కార్యాలయవర్గ ప్రతినిధులు పేర్కొన్నారు. ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం పుట్రేలలో మంగళవారం సాయంత్రం నాలుగు గంటల నుంచి నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు భీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి తెలిపారు.

జగనన్న లేఅవుట్‌లో అభివృద్ధి పనులు ప్రారంభం

కొండపల్లి(ఇబ్రహీంపట్నం): కొండపల్లిలో ఏర్పాటు చేసిన జగనన్న లేఅవుట్‌లో అభివృద్ధి పనులను ఎంపీపీ పాలడుగు జోత్స్న, అధికారులతో కలసి సోమవారం ప్రారంభించారు. ఎంపీడీఓ రామకృష్ణనాయక్, హౌసింగ్ డీఈ నాగమల్లేశ్వరరావు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

మైలవరంలో రూ.300కోట్లకు పైగా అభివృద్ధి

ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్

రెడ్డిగూడెం: మైలవరం నియోజకవర్గంలో రూ.300 కోట్లకు పైగా అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ తెలిపారు. మండలంలోని ముచ్చినపల్లిలో రూ. 3లక్షల వ్యయంతో నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని, రూ. 44లక్షల డీఎంఎఫ్ నిధులతో ఎస్సీ, బీసీ ఏరియాల్లో నిర్మించిన సిమెంట్ రోడ్లను ఎమ్మెల్యే సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో నియోజకవర్గంలో అగ్రస్థానంలో ఉందన్నారు. సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, గ్రామీణ ఆరోగ్య కేంద్రాల నిర్మాణం, 30కి పైగా కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం 14కి పైగా సొసైటీ భవనాలు నిర్మాణం, ఆధునికీకరణ, గోదాముల నిర్మాణం, నాడు–నేడుతో పాఠశాలలు, ఆస్పత్రి భవనాల నిర్మాణం, మైలవరంలో రూ. 3కోట్లతో ఏరియా ఆస్పత్రి భవనం నిర్మాణం, కొండపల్లి మున్సిపాలిటీలో రూ.కోటి వ్యయంతో రెండు వైఎస్సార్ సీపీ పట్టణ ఆరోగ్య కేంద్రాల నిర్మాణం, బీటీ రహదారులు, సిమెంట్‌రోడ్లు డ్రెయిన్ల నిర్మాణానికి భారీ నిధులు కేటాయించి చాలా చోట్ల పనులు కూడా పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. విద్యుత్ ఉప కేంద్రాల నిర్మాణంలో లో ఓల్టేజీ సమస్యలకు పరిష్కారం లభించిందన్నారు. తన శక్తి కొలది అవకాశం ఉన్నంతవరకు గ్రామాల్లో మౌలిక వసతులు కల్పనకు నిధులు మంజూరుకు కృషి చేసినట్లు పేర్కొన్నారు. నియోజకవర్గంలో పేదల సంక్షేమానికి రూ. 1,000 కోట్లతో అవినీతి రహిత పాలనలో నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసినట్లు పేర్కొన్నారు. నియోజకవర్గంలో 20వేల మందికి పైగా ఇళ్లు, స్థలాలు ఇచ్చామన్నారు. కార్యక్రమంలో మైలవరం మార్కెట్ యార్డు చైర్మన్ అప్పిడి సత్యనారాయణరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు విజయభాస్కరరెడ్డి, శ్రీరామపురం సర్పంచ్ శ్రీనివాసరావు, ముచ్చనపల్లి సర్పంచ్ జమలయ్య, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు తిరుపతిరావు, వైస్ ఎంపీపీ రాబర్టు పాల్గొన్నారు.



అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాద్ తదితరులు

గ్రామీణాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే రక్షణనిధి

తిరువూరురూరల్: గ్రామాల్లో అభివృద్ధి పనుల నిర్వహణకు ప్రభుత్వం నిధులు సమకూరుస్తోందని తిరువూరు ఎమ్మెల్యే కే రక్షణనిధి అన్నారు. తిరువూరు మండలంలోని కోకిలంపాడులో రూ.39.60 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం, వెల్‌నెస్ సెంటర్ భవనాలను ఎమ్మెల్యే సోమవారం ప్రారంభించారు. గతంలో మండల కేంద్రానికి వెళ్లి ప్రభుత్వ కార్యాలయాల్లో పనులు చేయించుకోవాల్సి వచ్చేదన్నారు. గ్రామస్థాయిలోనే అన్ని కార్యాలయాలూ ఏర్పాటు చేసి స్థానికంగానే ప్రభుత్వ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. రైతులకు ఆర్బీకేల ద్వారా విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను అసలు ధరకే అందుబాటులో ఉంచుతున్నందున సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏఎంసీ చైర్మన్ శీలం నాగనర్సిరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు యరమల రామచంద్రారెడ్డి, సర్పంచ్ మాధవి, మాజీ సర్పంచ్ నర్సిరెడ్డి, ఎంపీపీ భారతి, ఇన్‌చార్జి ఎంపీడీఓ నాగేశ్వరరావు పాల్గొన్నారు.



కోకిలంపాడులో ఆర్బీకే భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రక్షణనిధి

ఘనంగా వేణుగోపాలస్వామి కల్యాణం

నెమలి(గంపలగూడెం): గంపలగూడెం మండలం నెమలి వేణుగోపాలస్వామి ఆలయంలో పౌర్ణిమి సందర్భంగా స్వామి మాస కల్యాణం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు తిరునగరి గోపాలాచార్యులు, అర్చకబృందంచే సత్యభామ, రుక్మిణీదేవి సమేత శ్రీకృష్ణుని కల్యాణం నయనానందకరంగా సాగింది. 17 మంది దంపతులు పీటలపై కూర్చొని కన్యాదానం చేశారు.

పెనుగొలనులో..

పెనుగొలను(గంపలగూడెం): గంపలగూడెం మండలం పెనుగొలనులోని పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో స్వామి కల్యాణాన్ని సోమవారం వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు దాములూరి రామలింగేశ్వరశర్మ ఆధ్వర్యంలో గణపతి పూజతో ప్రత్యేక కార్యక్రమాలు కొనసాగించారు. గోవిందమాంబ, వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణాన్ని శాస్త్రోక్తంగా జరిపారు. కమిటీ సభ్యులు రామిశెట్టి కోటేశ్వరరావు, రంగు సత్యనారాయణ పాల్గొన్నారు.



వేణుగోపాల స్వామి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

కార్మికులపై ఏఎంటీ వేధింపులు ఆపాలి

నూజివీడు: ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు, ఏడీసీలపై ఏఎంటీ వేధింపులు ఆపాలని ఎంప్లాయీస్ యూనియన్ నూజివీడు డిపో ప్రధాన కార్యదర్శి రంగు శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. పట్టణంలోని ఆర్టీసీ డిపో వద్ద యూనియన్ గేట్ మీటింగ్‌ను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాజమాన్యం తీసుకుంటున్న ఏకపక్ష నిర్ణయాలను తక్షణమే ఆపాలని, అలాగే జూలై నుంచి కొందరికి ఉచిత మస్టర్‌లను ఇస్తున్నారన్నారు. వాటిపై వెంటనే విజిలెన్స్ విచారణ నిర్వహించి బాధ్యుల నుంచి రికవరీ చేయాలన్నారు. సీనియర్ డ్రైవర్లను, త్వరలో రిటైర్ అయ్యే డ్రైవర్లను దూర ప్రాంత సర్వీసులైన బెంగళూరు, హైదరాబాద్‌కు ఒత్తిడి చేసి పంపడం, ఓవర్ టైమ్ చేయించడం వంటి వాటిని మానుకోవాలన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. గేట్ మీటింగ్‌లో డిపో అధ్యక్షుడు ఎం.గంగాధరరావు, గౌరవాధ్యక్షుడు షేక్ ఇమామ్ సాహెబ్, జోనల్ సభ్యులు ఎండీ యాకుబ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం.చిరంజీవి, సభ్యులు ఎల్‌బీ నాయక్, ఎం.రాజశేఖర్, ఎంఎస్ కుమార్, బి.రాము పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత

మైలవరం: రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత అని కోర్టు సూపరింటెండెంట్ గంగా నాయక్ తెలిపారు. మైలవరం జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో సోమవారం న్యాయవాదులు, కోర్టు సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ప్రపంచ దేశాల్లో భారతదేశ రాజ్యాంగానికి అత్యున్నత విలువలు ఉన్నాయని, దానిని కాపాడాల్సిన బాధ్యత, రక్షిస్తామని రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా తెలిపారు. హైకోర్టు సర్క్యులర్ ప్రకారం భారత రాజ్యాంగ దినోత్సవం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు గంగానాయక్ తెలిపారు. మైలవరం బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వెంకట్రావు, మాజీ అధ్యక్షుడు రామకృష్ణ, న్యాయవాది మల్లికార్జునరావు పాల్గొన్నారు.



న్యాయవాదులు సిబ్బందితో ప్రతిజ్ఞ చేయిస్తున్న సూపరింటెండెంట్ గంగానాయక్

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ముసునూరు: ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులంతా వినియోగించుకోవాలని తహసీల్దార్ సుధ సూచించారు. చెక్కపల్లి వ్యవసాయ సొసైటీ వద్ద అధ్యక్షుడు కె.రాజానాయన ఆధ్వర్యాన గ్రామ ఆర్‌బీకేలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు.

సొసైటీలతో వ్యవసాయానికి ఊతం

ముసునూరు: సహకార రంగంతోనే వ్యవసాయానికి ఊపిరి, ఊతమని కళాజాత బృందం అవగాహన కల్పించారు. సోమవారం రమణక్కపేటలో పీఏసీఎస్ అధ్యక్షుడు, వైఎస్సార్ సీపీ నాయకుడు నామముల లక్ష్మయ్య ఆధ్వర్యంలో డిజిటల్ ఆర్థిక అక్షరాస్యతపై కళాజాత ద్వారా రైతులకు అవగాహన కల్పించారు.

అనుమతి లేకుండా మట్టి తరలిస్తే చర్యలు

విస్సన్నపేట: అధికారుల అనుమతులు లేకుండా మండలంలో మట్టి తోలకాలు నిర్వహిస్తే తగిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ చంద్రశేఖర్ సోమవారం పేర్కొన్నారు. అనుమతులు లేకుండా మట్టి రవాణా చేస్తున్న ఆరు ట్రాక్టర్లకు ఇటీవల సీజ్ చేశామని తెలిపారు.


HAPPY BIRTHDAY
యువనేతకు జన్మదిన శుభాకాంక్షలు
నూజివీడు నియోజకవర్గానికి రాబోయే కాలంలో కాబోయే యువనేత
జనం మెచ్చిన జననేత, తండ్రికితగ్గ తనయులు, ఎన్నికలు ఏవైనా విజయాలను
తనవైపు తిప్పుకోవడంలో దిట్ట, రాజకీయ వారసులు, యూత్ ఐకాన్
జనహృదయ యువనాయకులు, నూజివీడు డైనమిక్ యంగ్ టైగర్
శ్రీ మేకా వెంకట నాగ వేణుగోపాల అప్పారావు గారికి
మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు
వల్లూటి రఘు
YSR CP నాయకులు, దేవరగుంట
శెట్టిపల్లి హరిరామకృష్ణ ప్రసాద్
సర్పంచ్, మొర్సపూడి
దుడ్డు నాగమల్లేశ్వరరావు
సర్పంచ్, సుంకొల్లు
బోయపాటి ప్రతాప్
PACS ఛైర్పర్సన్, M.N. పాలెం
శీలం శ్రీనివాసారావు (పెద్దస్వామి)
సర్పంచ్, రామన్నగూడెం
వరికూటి వెంకటేశ్వరరావు
సర్పంచ్, యనమదల
చంటినాయన యువసేన నూజివీడు నియోజకవర్గం


యువనేతకు
జన్మదిన
శుభాకాంక్షలు
పోలిమెట్ల శివ
YSR CP, నూజివీడు మండల అధ్యక్షులు
పర్వతనేని కృష్ణబాబు
YSR CP నాయకులు, సీతారాంపురం
కృష్ణకంటి శివరామకృష్ణ
YSR CP నాయకులు, సీతారాంపురం
వి. శ్రీనివాస్
YSR CP నాయకులు, సీతారాంపురం
నూజివీడు నియోజకవర్గ మారాజు
మన ప్రియతమ శాసనసభ్యులు
శ్రీ మేకా వెంకట ప్రతాప్ అప్పారావు గారి
సుపుత్రుడు, రాజకీయ వారసుడు, మంచి మనసున్న
యువనాయకులు, నూజివీడు నియోజకవర్గానికి
రాబోయే కాలంలో కాబోయే యువరాజు,
నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు
ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి బాగోగులు
చూసుకునేబహుముఖ ప్రజ్ఞాశాలి, యువనేత
శ్రీ మేకా వెంకట నాగ వేణుగోపాల అప్పారావు గారికి
మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు
కవులూరి యోగి
YSR CP నాయకులు,
సీతారాంపురం, నూజివీడు మండలం